వార్త, శనివారం 3, డిసెంబరు 2022



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## ఆర్అండ్‌బి అధికారుల నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం

- టిప్పర్ డ్రైవర్‌ను కఠినంగా శిక్షించాలి
-రోడ్డు ప్రమాద మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం
-చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడి



రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తులను సముదాయిస్తున్న చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ళ,డిసెంబర్ 2,ప్రభాతవార్త**

చేవెళ్ల-శంకర్‌పల్లి రహదారిపై గల కల్లర్టుల వద్ద సూచికలను ఏర్పాటు చేయడంలో పూర్తిగా అర్అండ్‌బి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, అర్అండ్‌బి అధికారుల నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామ టర్నింగ్ వద్ద బస్సు కోసం వెచిఉన్న విద్యార్థులను వేగంగా వచ్చిన టిప్పర్ డీ కోట్టిన ప్రమాదంలో ఓ విద్యార్థి మృతి చేందగా, మరో ముగ్గురు విద్యార్థులు తీవ్రగా గాయపడ్డ ప్రమాద స్థలంను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సందిర్శించారు.రోడ్డు ప్రమాదంలో మృతి ,చెందిన విద్యార్థి కుటుంబానికి 50 వేల రూపాయలను నష్టపరిహారం అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... టిప్పర్‌ను అజాగ్రత్తగా నడిపి విద్యార్థి మృతికి కారణమైన టిప్పర్ డ్రైవర్‌ను కఠినంగా శిక్షించాలన్నారు. గొల్లపల్లి గ్రామ పరిధిలో బారికెడ్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిస్తామన్నారు. అధికారులకు కల్వర్టుల వద్ద బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించిన పట్టించుకోలేదని,ఫలితంగా ప్రమాదం జరిగిందన్నారు. అధికారులు సకాలంలో అదికారులు రోడ్డు వెంట బారికేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రమదాల నివారణకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదంలో మృతి చెందిన మృతుని కుటుంబాన్ని అదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, మొయినాబాద్ జడ్పిటిసి కాలే శ్రీకాంత్, సర్పంచ్ లక్ష్మన్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచుల సంఘం అద్యక్షుడు శివారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## ఒత్తిడిని తగ్గించే మార్గం క్రీడలు : ఎస్పీ

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**



ఒత్తిడిని తగ్గించే మార్గం క్రీడలు అని జిల్లా ఎస్పీ కోటి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని గ్రౌండ్‌లో బాడ్మిటన్ కోర్ట్‌ను ఎస్పీ కోటిరెడ్డి ప్రారంభించారు.అనంతరం ఎస్పీ, అదనపు ఎస్పీ రెండు జట్లుగా ఏర్పడి బాల్ బాడ్మింటన్ ఆడారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ..పోలిస్ అధికారులు సిబ్బంది క్రీడలపైనా మక్కువ పెంచుకోవాలని, క్రీడలు శరీరకంగా మానసికంగా ఉల్లాసాన్ని పెంచు తాయన్నారు.పోలీస్ అధికారులు ఒత్తిడిని తగ్గించే మార్గం క్రీడలు అని ప్రతి ఒక్కరూ తమ రోజువారి కార్యక్రమాలలో భాగంగా క్రీడలను ప్రముఖ స్థానం ఇవ్వాలన్నారు.మనతో పాటు మన కుటుంబ సభ్యులకు కూడా క్రీడల పట్ల అవగాహన కల్పించాలని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదనపు ఎస్పీ రశీద్,ఎస్‌బి ఇన్స్ పెక్టర్ నాగేశ్వర రావు,ఆర్ఐలు,ఆర్ఎస్ఐలు,క్యూఆర్‌టి టీమ్ సభ్యులు, యువకులు, పాల్గోన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీలను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు

**కీసర,డిసెంబరు2,ప్రభాతవార్త:** మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో గురువారం అర్ధరాత్రి అక్రమంగా మట్టిని తవ్వి తరలిస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఆర్ఐ రాజేష్ లారీలను సీజ్ చేశారు.ఆర్ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం అంకిరెడ్డిపల్లి రెవెన్యూ పరిధిలోని అర్ధరాత్రి రోబో సాండ్ వద్ద మట్టి తవ్వకాలు జరుగుతున్న విషయం తెలుసుకున్న ఆర్ఐ రాజేష్ రెవెన్యూ సిబ్బందితో నిఘా వేశారు. అనంతరం పోలీస్ సిబ్బంది సహకారంతో రాత్రి వెళల్లో అక్రమంగా మట్టిని రవాణా చేస్తున్న లారీని పట్టుకోవడం జరిగింది.దానితో పాటు హిటాచిని కూడా సీజ్ చేశారు.అదే విదంగా వాహనాలు ఎవరివని ఆరా తీయగా కీసర గ్రామానికి చెందిన సుగుణ రాజువి అని తెలింది.తహశీల్దార్ ఆదేశాల మేరకు వాహనాలను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్ తరలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విఆర్‌ఏ భాస్కర్ పాల్గొన్నారు.కీసర పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మహేశ్వరం టీఆర్ఎస్‌లో అంతర్గత గ్రూపులు చక్కబడతాయా...?

### -8 గ్రూపులుగా విడిపోయిన నాయకులు - పైన పటారం... లోన లొటారం

**మహేశ్వరం, డిసెంబర్ 2, (ప్రభాతవార్త) :**

మహేశ్వరంలోని టీఆర్ఎస్ పార్టీలో సీనియర్ నాయకుల మధ్యన అంతర్గత కుమ్ములాటల కారణంగా పార్టీ పరిస్థితి దినదిన గండంగా మారుతుంది. టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రెండో సారి కూడ కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత టీఆర్ఎస్ పార్టీ జోరు పుంజుకోని పలు పదవులు అనుభవిస్తున్న సీనియర్ నాయకులు తమను అమావస్యకు, పున్నానికి ఒకసారి కూడా పలకరించడం లేదని ఆరోపణలు మహేశ్వరం గ్రామ పంచాయతీలోని టీఆర్ఎస్ పార్టీలో నెలకొన్నది. ఈ పరిస్థితి చక్కదిద్దాడానికి సీనియర్లు ఎవరు కూడా సమన్వయంతో ముందుకు సాగకపోవడంతో సమస్య రోజురోజుకు మరింత జఠిలంగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి స్థానిక శాసన సభ సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మహేశ్వరం మేజర్ గ్రామ పంచాయతీలో టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుల మధ్య సమన్వయ లోపం వల్ల పార్టీ పరిస్థితి బలహీన పడుతుందన్న అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే యువత అత్యధిక శాతం బీజేపీ వైపు మొగ్గు చూపిన పార్టీ నాయకుల్లో మాత్రం మార్పు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గత ఎంపీటీసీ ఎన్నికల్లో రెండు ఎంపీటీసీలు ఓడిపోవడానికి పార్టీ నాయకుల మధ్యన నమన్వయం, ఐక్యత లేకపోవడమే కాకుండా ఇప్పటికీ వారు ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకొని ఇద్దరు టీఆర్ఎస్ ఎంపీటీసీల అభ్యర్థుల ఓటమికి కారకులయ్యారు. ఆ ఓటమితో స్థానిక నాయకులకు కనువింపు కలగలేదని పైగా ఇంకా పార్టీలో అనేక మందిని ఎస్టీ, బీసీ ఇతర సామాజిక మైనార్టీల వర్గాల ప్రజలను తమ వైపు మలుపుకోవడంలో గోరంగా వైఫల్యం చెందారన్న విమర్శలు ఉన్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న మహేశ్వరం గ్రామ పంచాయతీలో గత శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి, పలు సామాజిక వర్గాల ప్రజలు తమ ఓటు



హక్కుతో ఆదరించారు. గతంలో తీగల కృష్ణారెడ్డి ఓటమి కూడ మహేశ్వరమే ఓ కారణంగా చెప్పుకోవచ్చు. ఆనాడు కూడ తీగల కృష్ణారెడ్డిని సహితం భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రగాల్భాలు పలికిన టీఆర్ఎస్ నాయకులు ఇప్పటికీ తమ పార్టీని చక్కదిద్దుకోవడంలో ముందుకు రాలేకపోతున్నారు. సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్‌లోకి వచ్చిన తరువాత కూడా పార్టీ సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తు పార్టీ సీనియర్లను అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయిస్తున్న పార్టీ సీనియర్ నాయకులు మాత్రం ఈ అభివృద్ధి కార్యక్రమాలను కింది స్థాయి కార్యకర్తలకు, ఆయా కులాల వారికి చేరవేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విమర్శలు వెల్లువెత్తున్నాయి. గ్రామాల్లోలైనా మున్సిపల్‌లోనైనా ప్ర తి పార్టీలో రెండు మూడు గ్రూపులు ఉండటం సహజం కాని మహేశ్వరంలో ఉన్న టీఆర్ఎస్ నాయకులు 8గ్రూపులగా విడిపో యారు. కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్ ఒక వర్గం, మాజీ దేవస్థానం చైర్మన్ కాకీ కుమార ఒక వర్గం, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గోరళ్ల రమేష్ ఒక వర్గం, శ్రీనివాస్‌రెడ్డి, ఎం.ఏ షమీర్ ఒక వర్గం, మాజీ సర్పంచులు కె యాదయ్య, ఆనందంలు సమయ అనుకూలంగా ఎవరు పిలిస్తే వారి వైపు అంటూ కాలం గడుపుతు న్నారు. ఇలా గత కొంత కాలంగా మాజీ సర్పంచి కెయాదయ్య పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారన్న ఆరోపణలు వస్తు న్నాయి. ఇక ఉద్యమ కారుల్లో ఒకరు ఇద్దరు తప్ప మిగితవారం దరు పార్టీ కార్యక్రమాలకు అంటిముట్టనట్లే ఉంటున్నారని వినికిడి. కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్‌లోకి వచ్చిన టి.అంబయ్యయాదవ్, నవీన్, సుధీర్ గౌడ్, సయ్యద్ హబిల్అలీ, కె.ప్రభాకర్, పొల్కం బాలయ్యలతో పాటు కొంత మంది టీఆర్ఎస్‌లోకి రావడంతో పాత వారి మధ్య కొత్తవారి మధ్యన సక్యత లేని కారణంగా పార్టీ మరింత బలహీన పడుతుందని ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తున్నాయి. స్థానికంగా పదవులపై ఉన్న మోజు పార్టీని పటిష్టం చేయడంలో లేదన్న విమర్శలు స్థానికంగా కిందిస్థాయిలో వెల్లువెత్తున్నాయి. ఇకనైనా గతంలో టీఆర్ఎస్ పార్టీలో ఉన్న సీనియర్ నాయకుల మధ్య సక్యత, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుంచి టీఆర్ఎస్‌లోకి వచ్చి న నాయకుల మధ్య సక్యత లేకపోతే ముఖ్ముందు పార్టీ పరిస్థితి మరింత విషమించే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల ఒక అభివృద్ధి కార్యక్రమంలో కొంత మంది మహిళలను స్థానిక మంత్రి సబితాఇంద్రారెడ్డి మీ ఓటు ఎవరికి వేస్తారని ప్రశ్నిస్తే సైకిల్, చేతి గుర్తు అని చెప్పిన విషయాలు సోషల్ మీడియాలో భారీగా వైరల్‌గా మారాయి. ఇంత వరకు మహేశ్వరం నుంచి ఎవరు కూడా కారు గుర్తుపై గెలవకపోవడం, గతంలో తీగల కృష్ణారెడ్డి సైకిల్ గుర్తు పై గెలిచి టీఆర్ఎస్‌కు రావడం, రెండవ సారి సబితా ఇంద్రారెడ్డి చేతి గుర్తుపై గెలిచి టీఆర్ఎస్‌లోకి వెళ్లిన విషయం అందరికి తెలిసింది.

# స్వపక్షంలో...విపక్షం...!

- -ఎమ్మెల్యే వర్సెస్ జడ్పీటీసీలు
- -జడ్పీ నిధుల కేటాయింపులో చైర్మన్ వివక్ష చూపిస్తున్నారు : నవాబుపేట ఎంపీపీ భవానీ
- -ఎమ్మెల్యేలు అసెంబ్లీలో మాట్లాడి నిధులు రాబట్టాలి : దౌల్తాబాద్ జడ్పీటీసీ మహిపాల్
- -ఎమ్మెల్యేలు మాట్లాడితేనే నిధులు వస్తాయని మందలించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- -రసాభసగా కొనసాగిన జడ్పీ సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి



హాజరైన అధికారులు, ప్రజా ప్రతినిధులు

**వికారాబాద్, డిసెంబర్ 02, ప్రభాతవార్త:**

జడ్పీ సర్వసభ్య సమావేశంలో స్వపక్షంలోనే విపక్షం ఉందనిపించేలా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు వ్యవహరించారు. ఎమ్మెల్యే వర్సెస్.. జడ్పీటీసీలు అనే విధంగా జడ్పీ సర్వసభ్య సమావేశం కొనసాగింది. నిధుల కేటాయింపులో వివక్ష చూపిస్తున్నారని మంత్రి ముందే ఎమ్మెల్యేలు, జడ్పీటీసీలు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో వాదులడుకున్నారు. ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశంలో చర్చించి నిధులు తీసుకురావాలని దౌల్తాబాద్ జడ్పీటీసీ మహిపాల్ సమావేశం దృష్టికి తీసుకురావడంతో గందరగోళం చోటు చేసుకుంది. శుక్రవారం వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్పర్సన్ పి.సునీతారెడ్డి అధ్యక్షతన డీసీఆర్సీ భవనంలో జడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యతిథిగా విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి, జిల్లాలోని శాసన సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో అంశాలవారీగా అబివృద్ధి పనులు అధికారులు వివరిస్తుండగా నవాబుపేట ఎంపీపీ కాలే భవానీ మాట్లాడుతూ, జిల్లా పరిషత్ చైర్పర్సన్ నిధుల కేటాయింపులో తమ మండలం పై వివక్ష చూపిస్తున్నారని సభలో లేవనెత్తారు. ఈ విషయంపై స్పందించిన జడ్పీ చైర్‌పర్సన్ సునీతా రెడ్డి అందరికీ సమానంగా నిధులు కేటాయిస్తున్నామని, ఆధారం ఉంటేనే మాట్లాడాలని జడ్పీటీసీ భవానీ కి సూచించారు. ఎంపీపీకి నిధులు కేటాయించకుండా ఎంపీటీసీలకు నిధులు ఎలా కేటాయిస్తారని భవాని సునీతా రెడ్డిని ప్రశ్నించారు. ఇద్దరి మధ్యన వాగ్వివాదం చోటు చేసుకోవడంతో ఒక దశలో అదుపు తప్పిన జడ్పీ చైర్‌పర్సన్ క్యాస్ట్ ఫీలింగ్ తో అలా మాట్లాడుతున్నావని, ఎంపీపీ భవాని నీ లక్ష్యం టార్గెట్ చేస్తూ మాట్లాడారు. ఈ విషయమై మంత్రి సబితా రెడ్డి కలుగజేసుకొని సమస్యను సద్దుమణిగించే ప్రయత్నం చేశారు. అనంతరం సమావేశానికి ఆలస్యంగా వచ్చిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య విషయం గమనించి గరం గరంగా సభలో ప్రసంగించారు. జిల్లాలో జెడ్పీ నిధులు ఎక్కడెక్కడ కేటాయించారో, సమగ్ర సమాచారం సభలో చదివి వినిపించాలని జెడ్పీ సీఈఓ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అంతలోనే దౌల్తాబాద్ జడ్పీటీసీ మహిపాల్ మాట్లాడుతూ, ఎమ్మెల్యేలు అసెంబ్లీలో మాట్లాడి నిధులు తీసుకురావాలని, తాను రూ.6 లక్షల విలువగల పనులు చేసిన ఇప్పటివరకు బిల్లులు రాలేవని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కలుగజేసుకుని, మోమిన్‌పేట్ విషయంలో కలగ చేసుకోవడానికి మీకేమి సంబంధమని, ఎమ్మెల్యే అంటే తమాషాగా ఉందా...? ఎమ్మెల్యేలు పనిచేయనిదే నిధులు ఊరికే రావని జడ్పీటీసీ పై మండిపడ్డారు. చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య కలుగజేసుకుని, కూసో వయ్యా..కూసో..అంటూ..జడ్పీటీసీపై మండిపడ్డారు. ఎమ్మెల్యేల పనితీరు అడిగేందుకు నీకేం అధికారం ఉందంటూ గద్దించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రారంభోత్సవంలో తనకు తీవ్ర అవమానం జరిగిందని బొంరాస్‌పేట్ జడ్పీటీసీ అరుణ దేశాయి ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి సబితారెడ్డి కలుగజేసుకొని, ఇరువురుని సముదాయించారు. ఇంకోసారి ఎమ్మెల్యేలు ఉద్దేశించి మాట్లాడరాదని, శాసన సభ్యులు అసెంబ్లీలో మాట్లాడటంతో పాటు..సీఎం స్థాయిలో నిధులు రాబట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తారని, ఎమ్మెల్యేను చులకనగా మాట్లాడటం సరైన పద్దతి కాదని జడ్పీటీసీ మహిపాల్‌ను హెచ్చరించారు. నిధులపై సందేహాలు ఉంటే జడ్పీ సీఈఓను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పని చేసి జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. సమావేశం కొనసాగిన తీరును బట్టి చూస్తే...జిల్లాలో జడ్పీ చైర్పర్సన్-ఎమ్మెల్యేల మధ్య వార్ నడుస్తున్నట్లు తేటతెల్లమవుతుంది. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, డిఆర్ఓ అశోక్‌కుమార్, డీఆర్‌డీఓ కృష్ణన్, సర్వే ఆండ్ ల్యాండ్ రికార్డ్ ఏడి రాంరెడ్డి,డీఎంహెచ్ఓ పల్వన్ కుమార్, జిల్లా అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి : మంత్రి మల్లారెడ్డి

-కొర్రెముల జడ్పీ పాఠశాలలో 68 లక్షల నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన



కొర్రెముల జడ్పీ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం కొరకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 2, ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా దాదాపు ఏడు వేల 300 కోట్ల రూపాయల నిధులు కేటాయింపులు చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల జడ్పీ పాఠశాలను శుక్రవారం సందర్శించి దాదాపు 68 కోట్ల రూపాయల నిధులతో పాఠశాలలో అదనపు గదుల నిర్మాణంతో పాటు మరమ్మత్తు పనులకు మంత్రి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైనన్ని తరగతి గదుల ఏర్పాటు, కిచెన్ షెడ్డు నిర్మాణం, ఆధునిక మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వం పేద బడుగు బలహీన వర్గాలు చదివే పాఠశాలలను ఆధునీకరించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను ఖచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. ఇటీవల ప్రభుత్వ పాఠశాలలను ఆంగ్ల మిడియంగా మార్చడంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఆడ్మిషన్లు దొరకడం లేదని అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెద్ద ఎత్తున పెరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యసదుపాయం అందించడానికి దాదాపు పదివేల కోట్ల రూపాయలతో బస్తీ దవాఖానాలతో పాటు పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసి వైద్యసేవలు అందుబాటులో తెస్తున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ కె. జంగమ్మ, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, ఎంపీడీవో వై. అరుణ, టీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ టీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ సభ్యులు బొడ్డు వినోద, రామరావు, సొసైటీ డైరక్టర్లు ధర్మారెడ్డి, గోపు బాలయ్య, మాజీ సర్పంచ్ బైనగారి నాగరాజు, గ్రామ ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, వార్డు సభ్యులు ఎరుకల దుర్గారాజు గౌడ్, టీఆర్ఎస్ నాయకులు కందుల కుమార్, డొంకెని శంకర్ గౌడ్, బొడిగే శ్రీనివాస్ గౌడ్, పి. రమేశ్, నీరుడి శ్రీనివాస్ ముదిరాజ్, బొడ్డు నాగార్జున, గ్రామ కార్యదర్శి కవిత, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ వన నర్సరీలు త్వరగా పూర్తి చేయాలి

**శంకర్‌పల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త :**

మండలంలోని అన్ని గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామీణ వన నర్సరీలు త్వరగా పూర్తి చేయాలని ఏడీఐ డీపీఆర్ఓ నీరజ ఆదేశించారు. మండల సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... నర్సరీలను త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలలో మిగిలిన గ్రామంలో పూర్తి చేయాలని పనిచేసే ప్రతి పని వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా అన్ని పనులకు వర్కర్స్ తయారు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అన్ని గ్రామాల్లో ఇప్పటకిప ఒక గుంతలో నిర్వహించిన మరుగుదొడ్లను రెండవ కుంట తవ్వకాలు నిర్వహించాలని, పంచాయతీ కార్యదర్శులను కోరారు. పారిశుద్ధ్య నిర్వహన పనుల వసూలు సక్రమంగా వసూలు చేయాలని కోరారు. ప్లాస్టిక్‌ను సమూలంగా నిర్మూలించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వెంకయ్య, ఎంపీవో గీత, ఏపీవో నాగభేషణ్, పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఐ డీపీఆర్ఓ నీరజ

## శామీర్‌పేటలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవాలు

-ప్రతిష్టల కోసం జరిగిన యజ్ఞ,హోమాలు
-నేడు బొడ్రాయి(నాభి శిల), పోతలింగరాజుల విగ్రహాల ప్రతిష్ట
-రేపు గ్రామ దేవతలకు బోనాల పండుగ



శామీర్‌పేటలో ఘనంగ జరుగుతున్న బొడ్రాయి,పోతలింగరాజుల విగ్రహాల ప్రతిష్ట కోసం పూజలు జరిగిన దృశ్యం



ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచు వి.బాలమణి,నిర్వాహకులు, భక్తులు, తదితరులు దృశ్యం

**శామీర్‌పేట, డిసెంబరు 2, ప్రభాతవార్త**

శామీర్‌పేటలో బొడ్రాయి (నాభిశిల), పోతలింగరాజుల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ పూజలు ఘనంగ జరుగుతున్నాయి. శుక్రవారం శామీర్‌పేటలోని బొడ్రాయి వద్ద నాభిశిల (నూతన బొడ్రాయి), ముత్యాలమ్మ ఆలయం వద్ద పోతలింగరాజు విగ్రహాలను ప్రతిష్ట జరుగనున్నందున బొడ్రాయి వద్ద ఏర్పాటు చేసిన అలంకరణ వేధిక వద్ద వేద బ్రాహ్మణ పండితులు వాటి ప్రతిష్ట కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయితే శనివారం 3న ఉదయం బొడ్రాయి (నాభిశిల), పోతలింగరాజుల విగ్రహాల ప్రతిష్ట జరుగనున్నాయి. 4న ఆదివారం నూతన బొడ్రాయి, పోతలింగరాజుల దర్శనాలు, ఒడిబియ్యం పోసుకుని బోనాలు చేసి భక్తులు మొక్కులు తీర్చుకోనున్నారు. శుక్రవారం జరిగిన పూజా కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు. బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ వేడుకలను ఘనంగ జరుపుకుంటున్నారు. శామీర్‌పేటలో గ్రామ సర్పంచు వి.బాలమణి, ఉపసర్పంచు ఎన్.రమేశ్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు,మాజీ ఎంపిటిసి వి.సుదర్శన్, గ్రామ వార్డుసభ్యుల ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేసి ప్రతిష్ట వేడుకలను పాల్గొని ఘనంగ నిర్వహిస్తున్నారు. దీనిలో వారితో పాటు ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, ఎంపిటిసి సభ్యుడు డి.సాయిబాబు, సొసైటీ వైస్‌చైర్మన్ ఐలయ్యయాదవ్, శామీర్‌పేట పెద్ద చెరువు చైర్మన్ బి.ప్రభాకర్‌యాదవ్,సభ్యులు, పలువురు వార్డుసభ్యులు, కోఆప్షన్‌సభ్యులు, మాజీ సర్పంచులు బి.కిషోర్‌యాదవ్, డి.అరుణ్‌కుమార్, గ్రామ పెద్దలు, పలు పార్టీల నాయకులు, భక్తులు పాల్గొంటున్నారు. బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగ నిర్వాహకులు భక్తుల సౌకర్యం కోసం భారీఏర్పాట్లు చేశారు. శామీర్‌పేట గ్రామ పరిధిలో విద్యుత్ దీపాలతో అలంకరణ స్వాగతోరణాలు, అలంకరణలతో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ప్రతిష్ట సందర్భంగ ప్రధాన పూజారి జి.మురళీధర్‌శర్మ ఆధ్వర్యంలో పలువురు బ్రాహ్మణ వేదపండితులు పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం రెండవ రోజున విగ్రహాల ప్రతిష్టలు, ఆదివారం బోనాల పండుగను భక్తులు ఘనంగ జరుపుకోనున్నారు. శామీర్‌పేట గ్రామంలో గ్రామ బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగ గ్రామ ప్రజలంతా పండుగను జరుపుకుంటున్నందున గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



విగ్రహ ప్రతిష్టల సందర్భంగ దర్శించుకున్న నిర్వాహకుల, భక్తుల దృశ్యం

## యాచారంలో నల్లబెల్లం పట్టివేత

**యాచారం, డిసెంబర్ 2 ప్రభాతవార్త**



పోలీసుల తనిఖీలో పట్టుబడిన నల్లబెల్లం, నిందితులు

ఆంజనేయస్వామి మాల ధారణ వేసుకున్న ఇద్దరు వ్యక్తులు అక్రంగా నల్లబెల్లం తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు పట్టుకున్న సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొం డ జిల్లా నేరేడుగొమ్మ మండలం జోడిభాయ్ తండాకు చెందిన నేనావత్ లాలు, నల్లగొండ జిల్లా చిన్నంపల్లి గ్రామానికి చెందిన రామావత్ సింహాద్రిలు ఆంజనే యస్వామి మాల ధరించి ఆల్టో 800 వాహనంలో ప్రయాణిస్తుండగా పోలీసుల తనిఖీలో అక్రమంగా నల్లబెల్లాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేర కు ఇరువురు నిందితులపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సీతారామచంద్రస్వామి దేవాలయాభివృద్ధికి దాతలు సహకరించాలి

-దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా పిలుపు



దామరిగిద్దలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాయలం అభివృద్ధికి సర్పంచ్ వెంకటేశంగుప్తాకు నిధులు అందజేస్తున్న దాతలు

**చేవెళ్ళ, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

దామరిగిద్ద శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాయం అభివృద్ధికి దాతలు సహకరించాలని దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా కోరారు. దామరిగిద్దలో వెలిసిన పురాతన దేవాలయం అభివృద్ధికి గ్రామస్తులు ఘణపురం బాలయ్య కుమారులు శేఖర్, మల్లేష్, వెంకటేష్‌లు రూ. 61వేలు, అవుసుల అనంతచారి కుమారులు ప్రశాంత్, రాజు రూ. 12 వేల రూపాయలను శుక్రవారం దారమిగిద్ద గ్రామంలోని దేవాలయం అవరణలో విరాళాలలను అందజేశారు. ఈ సందర్భంగా దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా మాట్లాడుతూ గ్రామస్తులు దేవాలయం అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలన్నారు. గ్రామంలో వెలిసిన దేవాలయంను కాపాడుకోవాల్సిన భాధ్యత గ్రామస్తులందరిపైన ఉందన్నారు. శ్రీ సీతారామచంద్ర దేవాలయంలో నిత్యం పూజలు చేసేందుకు పంతులను ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామ తరుపున పూజారి దేవాలయంలో ఉండే విధంగా గ్రామస్తులు సహకరించాలన్నారు. నిత్యం పూజలు చేసే విధంగా చర్య లు తీసుకుంటున్నామన్నారు. దేవాలయం అభివృద్ధికి విరాళాలలను అందజేసిన దాతలను దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా శాలువాలతో సన్మానించారు. మరింతమంది దాతలు ముందుకు రావాలని సూచించారు.

## జనార్ధన్‌రెడ్డికి ఉపాధ్యాయులు ఓటు వేయాలి

-పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు కేశవులు



పిఆర్‌టియు కార్యాలయం సమావేశమైన ఉపాధ్యాయులు

**చేవెళ్ళ, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

టిఆర్‌టియు ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థిగా పోటి చేస్తున్న జనార్ధన్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని పిఆర్‌టియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కేశవులు సూచించారు. శుక్రవారం ఉపాధ్యాయ శాసనమండలి పిఆర్‌టియు అభ్యర్థిగా జనార్ధన్‌రెడ్డిని ప్రకటించారు. శుక్రవారం రాష్ట్ర శాఖ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిఆర్‌టియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కేశవులు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని ఉపాధాయులందరూ పిఆర్‌టియు బలపరిచిన అభ్యర్థి జనార్ధన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. జిల్లాలోని ప్రతి ఉపాధ్యాయున్ని కలిసి ఓటు వేయాలని కోరుతామన్నారు. జీఓ 317తో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా పాటుపడుతామన్నారు. పాత పెన్షన్ సాధన కోసం పనిచేస్తామన్నారు. బదిలీలు, ప్రమోషన్, పండిత్ పిఇటిల అప్‌గ్రేడేషన్ కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి జనార్ధన్‌రెడ్డి, పిఆర్‌టియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు ముకుందరెడ్డి, రాములు, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

-మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన చైర్మన్ చంద్రారెడ్డి



**నాగారం డిసెంబర్2, ప్రభాతవార్త :**

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని శిల్పనగర్‌లో 4.50 కోట్ల రూపాయలతో కొనసాగుతున్న వెజ్-నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను చైర్మన్ చంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్కెట్ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమానాలు పాటించకపోతే తగు చర్యలు తీసుకుంటామని కాంట్రాక్టర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ సుదర్శనం, రఘు, క్వాలిటీ కంట్రోల్ ఏఈ విశ్వనాథ్, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

## 12న చలో ఢిల్లీ విజయవంతం చేయాలి

-ఎస్సీ,ఎస్టీ, ఉపకులాలు, పెద్ద ఎత్తున తరలిరావాలి

-చేవెళ్ల నియోజకవర్గం మాదిగ జేఏసీ అధ్యక్షులు రాకేష్

**మొయినాబాద్, డిసెంబర్ 2, ప్రభాతవార్త :**

డిసెంబర్ 12,13, తేదిల్లో చలో ఢీల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శుక్రవారం పిలుపునిచ్చారు. దేశరాజధాని ఢీల్లీలో నూతన పార్లమెంట్ భవనానికి రాజ్యాంగా నిర్మాత డా. బాబా సాహేబ్ అంబేద్కర్ పేరును నామకరణం చేయాలని డిమాండ్ చేస్తు మాదిగల ఆధ్వర్యంలో చలో ఢీల్లీ కార్యాక్రమానికి చేవెళ్ల నియోజకవర్గం మాదిగ జేఏసీ అధ్యక్షులు, కట్టమీది రాకేష్, మరియు రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షులు నీరుడు వంశీ పిలుపునిచ్చారు. దేశ రాజాదానీ ఢీల్లీలో నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంట్ భవనానికి రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ గారి పేరు నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. జనాభా దమాశ ప్రకారం తెలంగాణలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ అమలుచేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు, మాదిగల హక్కుల కోసం చట్టాలు వాటి పరిష్కరణ కోసం, రిజర్వేషన్ అమలుకోసం తెలంగాణ మాదిగల జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు డా. పిడమర్తి రవి అన్న పిలుపుమేరకు డిసెంబర్ 12, 13వ తేదీలలో జరిగే చలో ఢీల్లీ కార్యక్రమంలో మాదిగలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, దేశంలో ఎస్సీ, ఎస్టీల పై నేటికి గ్రామాల్లో అంటరాని తనంతో అనగదొక్కుతున్నారని, డా. అంబేద్కర్ కోరుకున్న కులరహిత సమజం రావాలంటే నూతన పార్టమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు నామకరణం చేసేంత వరకు మాదిగలు ఉద్యమించడానికి సిద్దం కావాలని అన్నారు, ఈ కార్యక్రమంలో వివిధ నియోజక వర్గాల మండల, గ్రామాల మాదిగ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గ్రామాల్లో పార్టీని విస్తరించాలి

-పెద్ద ఎత్తున టిఆర్‌ఎస్‌లో చేరిన నారాయణదాస్ గూడ గ్రామస్తులు

-కందవాడ ఎంపిటిసి కావలి రవీందర్ యాదవ్ పిలుపు

**చేవెళ్ళ, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

కందవాడ గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలల్లో టిఆర్‌ఎస్ పార్టీని మరింతగా పటిష్టం చేసి విస్తరించాలని కందవాడ ఎంపిటిసి కావలి రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం చేవెళ్ల మండలం కందవాడ గ్రామ పంచాయతీ పరిధిలోని నారాయణదాస్ గూడ గ్రాస్తులు కందవాడ ఎంపిటిసి కావలి రవీందర్‌యదవ్, మల్లేష్, పాండు, రాజుల అద్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య సమక్షంలో సుమారు 50 మంది యువకులు టిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా కందవాడ ఎంపిటిసి కావలి రవీందర్ యాదవ్ మాట్లాడుతూ గతంలో కందవాడ గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలు కాంగ్రేస్‌కు కంచుకోటగా ఉండేదని, ప్రస్తుతం టిఆర్‌ఎస్‌కు కంచుకోటగా మారిందన్నారు. గ్రామాలల్లో రోజ రోజుకు జరగుతున్న అభివద్ధిని చూసి స్వచ్ఛందంగా గ్రామస్తులు పార్టీలో చేరుతున్నారన్నారు. టిఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ప్రజలు ఆకర్షితులౌతున్నారన్నారు. మిషన్ భగీరథతో ఇంటింటికి మంచినిటిని అందించిన ఘనత సిఎం కెసిఆర్‌కు మాత్రమే దక్కిందన్నారు. రైతులకు రుణమాఫితో పాటు 24 గంటలు విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు. గ్రామాలల్లోని రైతులకు రైతు బీమా, రైతు వేదికలు, రైతు బందు వంటి సంక్షేక పథకాలను అందజేస్తున్నామన్నారు. అడబిడ్డలకు అండగా కల్యాణలక్ష్మీ, షాదీముబారక్‌తో 1,00,116 రూపాయలను అందజేస్తున్నారన్నారు.



చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సమక్షంలో టిఆర్‌ఎస్ పార్టీలో చేసిన నారాయణదాస్ గూడ గ్రామానికి చేందిన యువకులు

## బస్సు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

**మర్పల్లి డిసెంబర్ 2 ప్రభాతవార్త :**

మర్పల్లి మండల కేంద్రానికి సరైన బస్సు సౌకర్యాలు లేకపోవడండంతో ప్రయాణీకులు పలు ఇబ్బందులు పడుతున్నారు మండలానికి రావాలన్న పోవాలన్న ఉద్యోగులు వ్యాపారవేత్తలు విద్యార్థులు ప్రజలు బసుల రాకకోసం గంటల తరబడి వేసి చూడవలసివస్తుంది కరోనా సమయం నుండి బస్సుల సంఖ్యను తగించడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. నగరానికి వెళ్లి రావడానికి ఎంతో సౌకర్యంగా ఉన్న తట్టెపల్లి బస్సును రద్దు చేయడంతో నగరానికి వెళ్లి రావడం ఇబ్బందిగా మారిందని ప్రయాణీకులు వాపోతున్నారు. హైదరాబాద్ డిపోకు చెందిన పంచలింగాల్ జహీరాబాద్ డిపోకు చెందిన కోహీర్‌మర్పల్లి వికారాబాద్ డిపోకు చెందిన హైదరాబాద్ తట్టెపల్లి బస్సులను రద్దు చేయడంతో ప్రయాణికులు పలు ఇబ్బందులు పడుతున్నారు .బస్సు సౌకర్యాలు లేకపోవడంతో ప్రైవేటు వాహనాలలో ప్రయాణించవలసి వస్తుందని ఆంటున్నారు. జహీరాబాద్ కోహీర్ బుదేరకు అసలు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రైవేటు వాహనాల జోరు పెరిగి పోయింది. బుదేర కోహీర్ పోవాలంటే డబుల్ కిరాయిలు వసూలు చేస్తున్నారు. 12కిలో మీటర్లు ఉన్నా బుదేరకు 12కిలో మీటర్లున్న కోహీర్ 40రూపాయల కిరాయి తీసుకుంటున్నారని ప్రయాణికులు వాపోతున్నారు.

సాయత్రం ఆరు దాటితే చాలు మర్పల్లి రాకపోకలు చేయాలంటే సోంత వాహనాలు తప్ప బస్సులు గాని ప్రైవేటు వాహనాలు కూడా ఉండకపోవడంతో ప్రయాణికులు పడరాని పాట్లు పడుతున్నారు. రద్దు చేసిన హైదరాబాద్ తట్టేపల్లి జహీరాబాద్ బుదేరా పంచలింగాల్ గ్రామాలకు బస్సులు నడపాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

## మత్స్యకారులకు చెరువుల్లో సభ్యత్వాలు కల్పించాలని ఆందోళన

**ఘట్‌కేసర్, డిసెంబర్ 2, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ ముదిరాజ్ మత్స్యకారులకు చెరువులో సభ్యత్వాలు కల్పించాలని శుక్రవారం కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. నెల రోజుల క్రితం హైదరాబాద్‌లోని మత్స్యశాఖ కార్యాలయంలో కమీషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేసినప్పటికి ఏలాంటి చర్యలు తీసుకోలేదంటూ మరోసారి ఎదులాబాద్ నుంచి పెద్దఎత్తున వెళ్లి కమీషనర్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఎదులాబాద్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గూడెపు నర్సింగరావు ఆధ్వర్యంలో మత్స్యకారులు మరోసారి ఆందోళనకు పూనుకున్నారు. ఎదులాబాద్ పంచాయతీ పరిధిలో దాదావు 778 ఎకరాల విస్తీర్ణంలో చెరువులు విస్తరించి ఉన్నాయని మత్స్యపారిశ్రామిక సహకార సంఘంలో 293 మందికి సభ్యత్వం ఉందని ఇంకా 485 మందికి అవకాశం ఉన్నా అధికారులు సభ్యత్వాలు ఇవ్వడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సంఘంలో సభ్యత్వాల కోసం 2016లో ధరఖాస్తు చేసుకోగా అధికారులు కాలుష్యం, కోర్టు కేసు ఉందని సభ్యత్వాలు కల్పించలేమని కోర్టులు, కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారని వాపోయారు.



మత్స్యశాఖ కమీషనర్ కార్యాలయంలో ధర్నా చేస్తున్న ముదిరాజ్ మత్స్యకారులు

## రూ.19 లక్షలతో మేడపాటినగర్‌కు రోడ్డు నిర్మాణం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ మాధవరెడ్డి

**ఘట్‌కేసర్, డిసెంబర్ 2, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ 9వ వార్డులోని మేడపాటినగర్‌కు శుక్రవారం సీసీ, బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి కొబ్బరికాయ కొట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. మున్సిపల్ నుంచి మంజూరు చేసిన రూ.19 లక్షలతో కొండాపూర్ రోడ్డు నుంచి మేడపాటినగర్‌కు 100 మీటర్ల సీసీ, 100 మీటర్ల బీటీ రోడ్డును వేస్తున్నారు. 9వ వార్డు ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు వైస్‌చైర్మన్ మాధవరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ బేతాల నర్సింగరావు, కోఆప్షన్‌సభ్యులు ఎస్‌కె. శౌకత్‌మియా, ఏఇ నరేశ్‌కుమార్, మాజీ వార్డుసభ్యురాలు అబ్బగోని మీనా, నాయకులు రాందాస్, సల్మాన్‌రెడ్డి, నజీర్, సుబ్బారావు, భాస్కర్ యాదవ్, యాదగిరి, ఆనంద్‌రెడ్డి, నరేశ్‌కుమార్‌గుప్తా, సత్యనారాయణ తది తరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించటానికి కృషి

-టిఎన్‌జిఓస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రవిప్రకాశ్



.టిఎన్‌జిఓస్ మేడ్చల్ యూనిట్ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు రవిప్రకాశ్, పాల్గొన్న పలువురు నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 2, ప్రభాతవార్త**

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టిఎన్‌జిఓస్ జిల్లా కమిటీ కృషి చేస్తుందని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు, జిల్లా ఉద్యోగుల జెఏసి చైర్మన్ రవిప్రకాశ్ పేర్కొన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లాలోని టిఎన్‌జిఓస్ మేడ్చల్ యూనిట్ సమావేశం అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి వై. మల్లేశ్‌ల సమక్షంలో జరిగింది. ఈ సమావేశంలో ముందుగ పలు ఉద్యోగుల సమస్యలపై పలు అంశాలపై చర్చించారు. దీనిలో కేంద్ర ఎక్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ ఈశ్వర్, పలువురు టిఎన్‌జిఓస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో పాల్గొన్న జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు రవిప్రకాశ్ సమక్షంలో పలు అంశాలపై ఉద్యోగుల సమస్యలపై సుధీర్ఘంగ చర్చించారు. మేడ్చల్ యూనిట్‌లో మూడు మండలాల పరిధిలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జిల్లా కమిటీ కృషి చేస్తుందన్నారు. పెండింగ్‌లో ఉన్న హెచ్‌ఆర్‌ఏ, డి.ఏ.లపై చర్చించారు. ఇటీవల వివిధ శాఖల్లో విలీనం చేసుకున్న విఆర్‌ఓల సమస్యలపై చర్చించి పరిష్కార దిశగ కృషి చేస్తామని జిల్లా అధ్యక్షులు రవిప్రకాశ్ పేర్కొన్నారు. అదే విధంగ జిల్లా టిఎన్‌జిఓస్ 2023 డైరీ, క్యాలండర్ నిర్వాహణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కోశాధికారి ప్రకాశ్, సంయుక్త కార్యదర్శి మల్లిఖార్జున్, ప్రచార కార్యదర్శి కాశిరెడ్డి, సంయుక్త కార్యదర్శి (మహిళ), సెంట్రల్ సహకార శాఖ ఉపాధ్యక్షులు శ్రీహరి, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు జేమ్స్‌దాస్, మెడికల్ అండ్ హెల్త్ ఫోరమ్ అధ్యక్షులు సత్యం, యూనిట్ కార్యదర్శి రాంచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**బషీరాబాద్, డిసెంబరు 02, ప్రభాతవార్త:** చేపల వేటకు వెళ్లిన ఓ వ్యక్తి చెరువులో పడి మృతి చెందిన సంఘటన బషీరాబాద్ మండల పరిధిలోని బద్లాపూర్ తండాలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని బద్లాపూర్ తండాకు చెందిన కిర్యానాయక్(65) నాలుగు రోజుల క్రితం చేపలు పట్టేందుకు చెరువుకు వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవటంతో కుటుంబ సభ్యులు గురువారం నాడు బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బద్లాపూర్ తాండ సమీపంలోని చెరువులో మృతదేహం గమనించిన గ్రామస్తులు పోలీసులకు, మృతుడి కుటుంబీకులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు శుక్రవారం ఉదయం సంఘటన స్థలాన్ని చేరుకోని చెరువులో నుండి మృతదేహన్ని వెలికి తీయించారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూర్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్థులు తెలిపారు. వ్యక్తి మృతి పట్లా మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## సిఎం సహాయనిధి పేదలకు వరం



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ

**తలకొండపల్లి డిసెంబర్2, ప్రభాతవార్త :**

నిరుపేదలకు సిఎం సహాయనిధి వరంగా మారిందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామానికి చెందిన శానమోని మాధవులు 52వేల రూపాయలు, ఎస్. కిష్టయ్యకు రూ. 16వేలు, జంగయ్య రూ. 40 వేలు మంజూరైన చెక్కులను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ... ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరి కి సిఎం సహాయనిధి వరంగా మారిందని ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరూ సిఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మెదక్‌పల్లి ఉప సర్పంచ్ నరేష్ రాజ్, నరేందర్ గౌడ్, సుదాకర్‌రెడ్డి, తిరుపతి గౌడ్, లాలయ్య, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## మేడ్చల్ నియోజకవర్గ ఓబీసీ సెల్ కన్వీనర్‌గా నాగేశ్‌గౌడ్

-సీనియర్ నేత నియామకంపై హర్షం

**ఘట్‌కేసర్, డిసెంబర్ 2, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఓబీసీ సెల్ కన్వీనర్‌గా బండ్లగూడెం నాగేశ్‌గౌడ్ నియమితులయ్యారు. ఘట్‌కేసర్ మండల ం చౌదరిగూడకు చెందిన నాగేశ్‌గౌడ్ సీనియర్ నాయకునిగా కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికి కృషి చేస్తుండటంతో నియోజకవర్గ ఓబీసీ విభాగం బాధ్యతలను అప్పగించారు. ఈమేరకు మేడ్చల్ జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ గువ్వ రవి ఆయన నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ అనుబంధ గ్రామం లింగాపూర్‌లో జరిగిన దళితవాడలో దళిత కాంగ్రెస్ పల్లెనిద్ర కార్యక్రమంలో టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి-మేడ్చల్ కాంగ్రెస్ జడ్పీఫ్లోర్ లీడర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి చేతుల నాగేశ్‌గౌడ్ నియామకపు పత్రాన్ని అందుకున్నారు. తనపై విశ్వాసంతో నియోజకవర్గ ఓబీసీ సెల్ కన్వీనర్‌గా నియమించినందుకు జిల్లా చైర్మన్ గువ్వ రవికి, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, టీపీసీసీ లీగల్ సెల్ సంయుక్త కన్వీనర్ పాలడుగు అమరేందర్‌రెడ్డిలకు నాగేశ్‌గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా నాగేశ్‌గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ నాయకులతో సమన్వయంతో పని చేస్తూ బీసీల సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## పారిశుధ్య నిర్మూలనకు అధిక ప్రాధాన్యత

-చెత్త బయట వేయరాదు: చైర్‌పర్సన్

**ఘట్‌కేసర్, డిసెంబర్ 2, ప్రభాతవార్త:**

పట్టణంలో పచ్చధనం, పరిశుభ్రతను పెంపొందించేందుకు తగిన చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 10వ వార్డులోని పటేల్‌నగర్‌లో శుక్రవారం పారిశుద్య పనులను ఆమె పర్యవేక్షించారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు, ప్లాస్టిక్ కవర్లను తొలగింప జేయించారు. వార్డులో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా శుభ్రం చేయాలని ఆమె సూచించారు. వచ్చే హరితహారంలో విరివిగా మొక్కలు నాటేందుకు అధికారులు తగిన రోడ్లను గుర్తించాలని సూచించారు. మున్సిపల్‌లో పారిశుద్య నిర్మూలనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రజలు చెత్తను బయట వేయకూడదని చెత్త ఆటోలలో వేయాలని పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్, పారిశుద్య కార్మికుల సూపర్‌వైజర్ రాములు, శానిటైజేషన్ పర్యవేక్షకుడు శంభుప్రసాద్ తదితరులు ఉన్నారు.



పటేల్‌నగర్‌లో పారిశుద్య పనులు చేయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్

## రాష్ట్ర సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: రమేష్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న టిఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పాశ్ఛ భాష

**యాచారం, డిసెంబర్ 2 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర సంక్షేమమే ధ్యేయంగా టిఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని టిఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్నాటి రమేష్‌గౌడ్, పాశ్ఛ భాషలు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తాడిపత్రి గ్రామంలో ఏర్పాటు చేసిన టిఆర్‌ఎస్ గ్రామశాఖ సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం, గెలుపే లక్ష్యంగా మరింత ఉత్సాహంగా ముందుకు సాగుతామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉత్సాహంగా గ్రామస్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామశాఖ అధ్యక్షుడు మల్లేష్, కార్యదర్శి పాండు, 50 మంది కార్యకర్తల ప్రొఫైల్ పత్రాలను ఈ సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు హరికిషన్‌రెడ్డి, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పిఏసిఎస్ డైరెక్టర్ శశికళ, పార్టీ ముఖ్యులు, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటలు నేర్పించే యువకుడికి వేతనం అందజేత



వేతనాన్ని అందజేస్తున్న మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి

**మేడ్చల్, డిసెంబర్ 2. ప్రభాతవార్త ః**

విద్యార్థులకు ఆటలు నేర్పించడానికి గౌడవెల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేకంగా నియమించిన యువకుడికి ఆ గ్రామ మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి మూడు నెలల వేతనం రూ. 15 వేలు శుక్రవారం అందజేశాడు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెంటమ్మ, మాజీ ఎంపిపి నర్సింహగౌడ్, వార్డు సభ్యులు సుదర్శన్‌రెడ్డి, ప్రభాకర్ ముదిరాజ్, సదానందం గౌడ్, ప్రధానోపాధ్యాయుడు మాణిక్యల్ రావు, నాయకుడు విగ్నేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా అయ్యప్ప స్వామి పడిపూజ



అయ్యప్ప స్వామి పడిపూజ చేస్తున్న శ్రీ సతీషన్ నాయర్ గురుస్వామి

**షాబాద్, డిసెంబర్ 2, ప్రభాతవార్త :**

స్వామియే శరణం అయ్యప్ప అంటూ కొమరబండ గ్రామం మార్మోగింది. షాబాద్ మండల పరిధిలోని కొమరబండ గ్రామంలో శుక్రవారం శ్రీ బుగ్గరామేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో గురుబ్రహ్మ శ్రీ సతీషన్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురుస్వామి సతీషన్ నాయర్ పాడిన పాటలకు భక్తులు మంత్రముగ్దులయ్యారు. ఈపూజలో ఆయా గ్రామాల స్వాములు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలి

**షాబాద్, డిసెంబర్ 2, ప్రభాతవార్త :**

గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని సర్పంచ్ బండ స్వర్ణలత సతీష్‌యాదవ్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని రుద్రారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు గుడ్లను పంపిణీ చేశారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ.... గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా ఇద్దరికి సరిపడ పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తాజా ఆకుకూరలు, పండ్లు, పాలతో పాటు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కంసమ్మ, గర్భిణులు, బాలింతలు, ఆయా మాణెమ్మ ఉన్నారు.



గర్భిణులు, బాలింతలకు గుడ్లను పంపిణీ చేస్తున్న సర్పంచ్

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited Ibrahimpatnam Branch, Hyderabad is dealing with financing business in the course of business **Sri. YATA NARSIMHA S/o. PENTAIAH** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e., **All that the Plot No.9 in Survey No.93, admeasuring 144 Sq Yds equivalent to 120.42 Sq.Mtrs, Situated at Japal Village, Manchal Mandal, Rangareddy District and Bounded as Follows:-** NORTH : Plot No.13. SOUTH : 12'Wide Road. EAST : 12'Wide Road. WEST : Plot No.10. Towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**Sd/- S.SRINIVAS RAO, A.SUPRIYA**
Advocates
H.No.2-19/A/10/A,
Balaji Enclave Extn,
East Kalyanpur, Uppal,
Hyderabad-500 039
**Cell: 9948104019**

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited Ibrahimpatnam Branch, Hyderabad is dealing with financing business in the course of business **Smt.Madduri Narsimha S/o Maddhuri Sathaiah** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e., **All that the Plot No.24 in Survey No.671, Block 11, admeasuring 100 Sq Yds Situated at Amanghal Village & Municipality, Amanghal Mandal, Rangareddy District and Bounded as Follows:-**NORTH : Plot No.25. SOUTH : Plot No.23. EAST : Plot No.27. WEST: 20'Wide Road. Towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**Sd/- S.SRINIVAS RAO, A.SUPRIYA**
Advocates
H.No.2-19-/A/10/A,
Balaji Enclave Extn,
East Kalyanpur, Uppal,
Hyderabad-500 039
**Cell: 9948104019**

## పరిగిలో అయ్యప్ప పడిపూజ



**పరిగి డిసెంబర్2,ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పరిగిలో నాలుగో వార్డులో కౌన్సిలర్ వరాల రవి ఘనంగా నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, ఉమ్మడి జిల్లా డిసిసిబి. చైర్మన్ మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొని భజనలతో అయ్యప్ప పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్,సీనియర్ నాయకులు అనిల్ రెడ్డి, ప్రభాకర్ గుప్తా,కుల్కచర్ల మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు శేరిరామ్ రెడ్డి, పిఆర్‌టియు జర్నల్ సెక్రెటరీ బసవరాజ్,మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని కలిసిన చైర్మన్ మహేందర్



తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డిని కలిసిన కోట్‌పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్

**కోట్‌పల్లి, డిసెంబర్ 02, ప్రభాతవార్త :**
తాండూర్ శాసన సభ్యులు పైలట్ రోహిత్‌రెడ్డి గారిని తాండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నాడు కోట్‌పల్లి మండలానికి చెందిన గ్రామ పెద్దలు అందరూ కలిసి హనుమాన్ మందిర్ నిర్మాణం కోసం సహాయం చేయాలని కోరగా సా ఎకూలంగా స్పందించి తన వంతు సహాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ తెలిపారు.మండల నాయకులు పెద్దలు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలపడం జరిగిందని వారు పేర్కొన్నారు.

## రేపు ఎంఆర్‌పిఎస్ మండల సమీక్ష సమావేశం

**-ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మల్లికార్జున్ మాదిగ**



మాట్లాడుతున్న జిల్లా కన్వీనర్ మల్లికార్జున్

**పెద్దేముల్, డిసెంబరు 2, ప్రభాతవార్త:**
ఈ నెల 4న ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ మండల సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మల్లికార్జున్ మాదిగ, యంఎస్‌పి మండల ఇంచార్జ్ స్వామిదాసు, ఎంఆర్‌పిఎస్ ఇంచార్జ్ గుడిసె గోపాల్, కో ఇంచార్జ్ క్రిష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ 28 సంవత్సరాలుగా ఎస్‌సి వర్గీకరణతో పాటు అన్ని వర్గాల ప్రజల హక్కుల కోసం మందక్రిష్ణ మాదిగ నాయకత్వంలో నిరంతర పోరాటం చేస్తున్న ప్రజాసంఘ అని అన్నారు. ఆదివారం నిర్వహించబోయే సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంఆర్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ళ శివ మాదిగ హాజరవుతున్నట్లు చెప్పారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల యంఆర్‌పిఎస్ కమిటీల నాయకులు, కార్యకర్తలు ప్రతిఒక్కరు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ కందనెల్లి గ్రామ కమిటి అధ్యక్షులు ఎల్లేశం మాదిగ, మారెపల్లి గ్రామ కమిటి అధ్యక్షులు జగదీష్, హరిసూధన్, నాయకులు మహేష్, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## కీసరలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ



ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న జిల్లా వైద్యాధికారి నారాయణరావు,మండల వైద్యాధికారి సరిత

**కీసర,డిసెంబరు2,ప్రభాతవార్తః**
ఎయిడ్స్ వ్యాధిని ప్రతి ఒక్కరూ నిర్మూలిద్దాం అని జిల్లా వైద్యాధికారి నారాయణరావు అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన కీసరలో మండల వైద్యాధికారి సరిత ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి నారాయణరావు మాట్లాడుతూ... వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా జిల్లా స్థాయి అధికారులు,ప్రజలు ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పరీక్షలు చేసుకోవాలన్నారు.త్వరలోనే మండలంలోని వివిధ గ్రామాలలో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, ప్రోగ్రాం అఫీసర్ సంధ్యారాణి,వైస్ ఎంపిపి సత్తిరెడ్డి,బోగారం ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి,డాక్టర్లు కృతిక,వెంకన్న,సూపర్‌వైజర్లు విజయలక్ష్మి,సూర్యకాంతం,మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలి

**-పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి రాజేష్ డిమాండ్**

**చేవెళ్ళ,డిసెంబర్ 2,ప్రభాతవార్త :**
గోల్లపల్లి గ్రామం మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతుని కుటుంబానికి 25 లక్షలు రూపాయలను నష్టపరిహారం అందజేయాలని పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి రాజేష్ డిమాండ్ చేశారు. రోడ్డు ప్రమాదం జరిగిన ప్రాంతంలోని రోడ్డుపై బైఠాయించారు.ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ మృతుల కుబుంబాలను అదుకోవాని, రోడ్డు ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను కఠినంగా శిక్షించాలన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చేందిన రిత్విక్‌కు కుటుంబాన్ని అన్ని విధాలుగా అదుకోవాలన్నారు. రహదారిపై గల టర్నింగ్ దగ్గర సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.



గోల్లపల్లి గ్రామ వద్ద గల రహదారిపై బైఠాయించిన గ్రామస్తులు

## అర్హత గల ప్రతి ఒక్కరిని ఓటర్ జాబితాలో చేర్చాలి

**-కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్‌కుమార్ వ్యాస్**



వీడియో కాన్ఫరెన్సును తిలకిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, డీఆర్‌ఓ అశోక్‌కుమార్

**వికారాబాద్, డిసెంబర్ 02, ప్రభాతవార్త:**
ప్రత్యేక ఓటర్ సవరణ జాబితా 2023 రూపకల్పనలో అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో పేర్లు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ కుమార్ వ్యాస్ తెలిపారు. శుక్రవారం ఢిల్లీ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ కుమార్ వ్యాస్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో, జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో ఆయన మాట్లాడారు. ఓటర్ నమోదు కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిశీలన చేసి అర్హులకు ఓటు హక్కు కల్పించాలని సూచించారు. విద్యాసంస్థల్లో విద్యార్థులు అందరూ వారి పేర్లు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్పులు, చేర్పులు చేసి తుది ఓటర్ జాబితా పకడ్బందీగా తయారు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయిలలో ఓటర్ నమోదు అవగాహన, ప్రచార కార్యక్రమాలు చేపట్టడంతో పాటు పోలింగ్ బూత్ స్థాయిలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో మాట్లాడుతూ, ఈనెల 3,4 తేదీలలో చనిపోయిన వారి వివరాలు తీసుకొని జాబితా నుండి తొలగించాలని, కొత్తగా ఓటర్ నమోదుకు ఎక్కువ మంది నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు. ఆఫ్ లైన్‌లో వచ్చిన దరఖాస్తులు డిజిటలైజేషన్ చేయాలని, ఎప్పటికప్పుడు వచ్చిన దరఖాస్తులు పరిశీలన చేసి మార్పులు, చేర్పులు చేయాలని ఆదేశించారు. ఇంటింటికీ వెళ్లి నమోదు చేయించి తుది జాబితా పకడ్బందీగా తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి బూత్‌లో శని, ఆదివారం రెండు రోజులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బియల్‌ఓలు పోలింగ్ బూత్‌ల వద్ద అందు బాటులో ఉంటారన్నారు. యువత అందరు తమ ఓటు హక్కు పొందేవిధంగా కళాశాలలు, విద్యా సంస్థలలో యువకులకు ప్రధానోపాధ్యాయులు అవగాహన కల్పించి ఓటురుగా నమోదు అయ్యేలా చూడాలన్నారు. ఈ వీడియో సమా వేశంలో జిల్లా రెవి న్యూ అధికారి అశోక్ కుమార్, ఎలక్షన్ తహసీల్దార్ రవీం దర్‌దత్తు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ ఈకేవైసీకి వెంటనే దరఖాస్తు చేసుకోవాలి

**- షాద్‌నగర్ వ్యవసాయ సహాయ సంచాలకుడు రాజరత్నం**
**- సీఎస్‌సీ సెంటర్లను సందర్శించిన వ్యవసాయాధికారులు.**



సీఎస్‌సీ సెంటర్ల రైతుల ధరఖాస్తులను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

**షాద్‌నగర్, డిసెంబర్ 2, (ప్రభాతవార్త) :**
ప్రధాన మంత్రి ప్రవేశపెట్టిన పీఎం కిసాన్ ఈకేవైసీకి ధరఖాస్తు చేసుకొని రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని షాద్‌నగర్ వ్యవసాయ సహాయ సంచాలకుడు టి.రాజరత్నం రైతులకు సూచించారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చించోడ్, చౌలపల్లి గ్రామాలల్లోని సీఎస్‌సీ కేంద్రాలను మండల వ్యవసాయాధికారి నిషాంత్‌కుమార్‌తో కలిసి ఆయన సందర్శించి రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పీఎం కిసాన్ ఈకేవైసీకి ధరఖాస్తు చేసుకోవడానికి ఇంకా నాలుగు రోజులు మాత్రమే గడువు ఉందని, ఇప్పటి వరకు ధరఖాస్తు చేసుకోని రైతులు వెంటనే ఆయా గ్రామాల్లోనీ సీఎస్‌సీ సెంటర్ల ద్వారా లేదా మీసేవ కార్యాలయల్లోనైనా ధరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రధాన మంత్రి ప్రవేశపెట్టిన పీఎం కిసాన్ ఈకేవైసీకి ధరఖాస్తు చేసుకోని రైతులు సంవత్సరానికి వచ్చే రూ.6వేల రూపాయలు కోల్పోతారని ఆయన పేర్కొన్నారు. ధరఖాస్తు చేసుకునే రైతులు ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకొని సమీపంలోని సీఎస్‌సీ సెంటర్లకు వెళ్లి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, వ్యవసాయ విస్తరణ అధికారి జీ.ప్రణీత, రైతులు, సీఎస్ఎస్ నిర్వహకులు వెంకటేష్, రమేష్‌లు తదితరులు ఉన్నారు.

## శ్రీకృష్ణ భగవాన్ విగ్రహ ప్రతిష్ట స్వర్ణోత్సవాలు



శ్రీకృష్ణ భగవానుని విగ్రహ

**శంకర్‌పల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త :**
శంకర్‌పల్లి మున్సిపాలిటీలో ప్రముఖ ఆలయంగా విరజిల్లుతూ భక్తుల కొంగు బంగారంగా నిలుస్తూ కోరిన వారి మొక్కులు తీరుస్తూ భక్తుల పాలిట వరప్రదాయంగా నిలుస్తున్న గీతామందిర్ ఆలయంలోని శ్రీకృష్ణ భగవానుని విగ్రహ ప్రతిష్ఠ జరిగి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలు జరుపుతున్నామని ఆలయ కమిటీ గీతామాత భక్త బృందం ఓ ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 3,4,5తేదీల్లో ఉదయం 9గంటల నుండి భజనలు సంకీర్తనలు తదుపరి చండీయాగం, రుద్రయాగం, గీతాపారాయణహోమాలు జరుగుతూ మధ్యాహ్నం అన్న వితరణ జరిగిన తర్వాత మహిళామాతృమూర్తులచే లలిత సహస్రనామాలు, హనుమాన్ చాలీసా భగవద్గీతలోని మొత్తం 18అధ్యాయాలు పఠనాలు కొనసాగుతాయని, సాయంత్రం మహాత్ముల ప్రవచనాలు, కళాకారుల సంకీర్తనలు వివిధ గ్రామాల భజన మండలాలచే భజన కార్యక్రమాలు ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రతి నిమిషం భగవన్నామ సంకీర్తనలు జరుగుతాయని వేద మూర్తులను బ్రహ్మోత్తములచే హోమ యజ్ఞ కార్యక్రమాలు జరుగుతాయని గీతామందిర ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని వచ్చే అతిథులందరికి సకల సౌకర్యాలు ఏర్పాట్లు చేశామని అందరికి ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం సాయంత్రం అల్పాహార సదుపాయాలు కల్పిస్తున్నామని, 3వ తేది నుండి 5వ తేదీ వరకు గీతామందిర్ ఆలయ పరిసరాల్లో అధ్యాత్మిక వెల్లివిరుస్తుందని, ఈ పుణ్యాకార్యక్రమంలో ఆశేష భక్త జనావలి పాల్గొని శ్రీకృష్ణ పరమాత్మ కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ వారు తెలిపారు.

## నేడు ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళా



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్ ప్రభు

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 2, (ప్రభాతవార్త) :**
ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం మ్యాజిక్ బస్ ఇండియా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మేగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.ప్రభు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ... కళాశాల ఆవరణలో ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ జాబ్‌మేళాలో గూగుల్, ఆర్కిడ్, వరుణ్ మోటార్స్, ముత్తూట్ ఫైనాన్స్, అపోలో ఫార్మసీ వారు దాదాపు 600పైగా ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క నిరుద్యోగి సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ అన్నారు. అదేవిధంగా మ్యాజిక్ బస్ ఇండియా రిసోర్స్ పర్సన్స్ బి.రామకృష్ణ, షేక్ హబీబ్‌లు గత వారం రోజులుగా విద్యార్థులకు కంప్యూటర్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్‌లలో విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ ఇచ్చినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ జాబ్‌మేళాకు హాజరయ్యే విద్యార్థులు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ మారుకల మెమోలు, ఆధార్‌కార్డు, పాస్‌ఫోర్ట్ సైజ్ ఫోటోలతో పాటు ఒక బయోడేటా ఫాం తీసుకోని రావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కోర్స్ కోఆర్డినేటర్ బి.రజిత, నాగోజీ, పి.పద్మజ, లక్ష్మి, శ్రీలక్ష్మి, వెంకటలక్ష్మి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రీజినల్ స్థాయి సైన్స్‌ఫేర్‌లో సత్తాచాటిన కొడంగల్ విద్యార్థులు



సైన్స్ ఫేర్‌లో విజేతలుగా నిలిచిన కొడంగల్ గిరిజన గురుకులం విద్యార్థులు

**కొడంగల్,డిసెంబర్ 2ప్రభాతవార్త**
తెలంగాణా గిరిజన గురుకులం రీజినల్ స్థాయి ఇగ్నైట్ పేస్ట్,సైన్స్ ఫేర్‌లో కొడంగల్ గిరిజన గురుకుల బాలుర పాఠశాల,కళాశాల విద్యార్థులు సత్తాచాటారు.రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో గతనెల 29,30న నిర్వహించిన సైన్స్ ఫేర్‌లో విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ ఈ.బలరాం తెలిపారు.పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో విద్యార్థులు నవీన్(స్పాట్ డ్రాయింగ్), రాహుల్(వ్యాసరచన),జే.నందు(వక్తృత్వ) పోటిల్లో ప్రథమ బహుమతి పొందారు.అలాగే శితేజ(వక్తృత్వ),సచిన్(బెస్ట్ ఆఫ్ వేస్ట్),విష్వానంద్(చేతిరాత,వ్యాసరచన) పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించారు.అలాగే జూనియర్ విభాగంలో అనిల్(స్పెల్ బి,వ్యాసరచన),రోషన్ పవార్(వక్తృత్వ),శివ(గ్రూప్ డ్యాన్స్)పోటీల్లో ప్రథమ బహుమతి సాధించగా రోషన్(స్పెల్ బి,వ్యాసరచన),సతీష్(ఫ్యాషన్ డ్రెస్),హరిచంద్ర(వీడియో రివ్యూ,చేతిరాత)లు ద్వితీయ బహుమతులు సాధించారు.అలాగే ఎం.రాకేష్(వ్యాసరచన)ఎం.బాలు(యూత్ పార్లమెంట్)లు తృతీయ బహుమతులతో విజేతలుగా నిలిచారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచిన విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది,ప్రిన్సిపాల్ బలరాంను గురుకులం డిపూ ్యటీ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి,రంగారెడ్డి,హైదరాబాద్ ప్రాంతీయ సమన్వయ అధికారి పీఎస్ కళ్యాణిలు అభినందించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఈ.బలరాం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భవిష్యత్తులో కొడంగల్ పాఠశాలను ఉత్తమమైన పాఠశాలగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నగదు పారితోషకాన్ని అందించారు.

## హామీలను అమలు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**-నిరుద్యోగభృతి చెల్లించాలి**
**-ఉద్యోగఖాళీలు వెంటనే భర్తీ చేయాలి**
**-బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు బుద్ధి శ్రీనివాస్**
**-బిజెవైఎం ఆధ్వర్యంలో ఎంసిపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా**

**శామీర్‌పేట, డిసెంబరు 2, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో విఫలమైందని, వెంటనే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని, ఖాళీగ ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుద్ధి శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బిజెవైఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు మండల బిజెవైఎం ఆధ్వర్యంలో బిజెపి,బిజెవైఎం నాయకులు పాల్గొని ధర్నా చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగ బిజెపి,బిజెవైఎం నాయకులు నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు నంద్యాల శ్రీనివాస్, రాష్ట్ర బిజెవైఎం అధికార ప్రతినిధి ఎన్.రవీందర్‌గౌడ్, మండల బిజెవైఎం అధ్యక్షులు గవ్వల వేణు, రాష్ట్ర ఎస్టీమోర్చ నాయకులు సుధాకర్ నాయక్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి వనందాసు సాయిగౌడ్, జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, జిల్లా ఎస్టీమోర్చ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్‌నాయక్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శులు తప్పెట్ల నరేందర్ గౌడ్, మల్లెపల్లి నాగరాజు, మండల కిసాన్‌మోర్చ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మండల ఎస్టీమోర్చ అధ్యక్షులు వీరేశ్‌నాయక్, మండల ఉపాధ్యక్షులు ఎల్లం రమేశ్, మండల నాయకులు మచ్చేందర్‌రెడ్డి, శ్రవణ్‌రెడ్డి, పరమేశ్‌గౌడ్, శ్రీశైలం,వెంకటేశ, తదితరులు పాల్గొన్నారు.



.మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద బిజెవైఎం ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో పాల్గొన్న బిజెపి, బిజెవైఎం నాయకులు, కార్యకర్తలు

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే స్థల పరిశీలిన



అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్,డిసెంబర్ 2ప్రభాతవార్త**
కొడంగల్ పట్టణ శివారులోని బండల ఎల్లమ్మ దేవాలయ సమీపంలో అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి సంబందించిన స్థలాన్ని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పరిశీలించారు.శుక్రవారం ఆయన ఆలయ నిర్మాణం చేపట్టే ప్రదేశాన్ని పరిశీలించి స్థలం,వ్యయం తదితర అంశాలపై అయ్యప్ప సేవా సమితి సభ్యులను అడిగి తెలుసుకున్నారు.అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందించేందుకు తాను సిద్దంగా ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఆలయ నిర్మాణంలో భాగంగా ఈనెల 5న భూమిపూజ చేయనున్నట్లు అయ్యప్ప భక్తులు తెలిపారు.అలాగే ఈనెల 11న అదే స్థలంలో అయ్యప్ప స్వామి మహాపడిపూజ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,డాక్టర్ రవీంద్ర యాదవ్,కానుకుర్తి నర్సిరెడ్డి,టీ.గోపాల్,జగదీశ్‌గౌడ్ తదితరులున్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్

**కొడంగల్,డిసెంబర్ 2 ప్రభాతవార్త**
కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని మాక్కామసీద్ నుంచి వడ్డర్‌గల్లీ వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం మున్సిపల్ చెర్మేన జగదీశ్వర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ది పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని,ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రణాళికా బద్దంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రధానంగా మీషన్ భగీరథ ద్వారా తాగునీరు,సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మురుగుకాల్వల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. కాగా సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటిస్తూ పది కాలాల పాటు ఉండేలా త్వరితగతిన పూర్తి చేయాలని సంభందిత కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం.గౌసన్‌తో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి కాలనీలో సమస్యలతో ప్రజల ఇబ్బందులు: ఎంపిపి



ఎదులాబాద్ బీసీ కాలనీలో పర్యటిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, డిసెంబర్ 2, ప్రభాతవార్త:**
అధికారులు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని బీసీకాలనీని శుక్రవారం ఆయన సందర్శించారు. కాలనీలో కరెంట్ లోఓల్టేజీ సమస్యతో ఎల్రక్టానిక్ పరికరాలు కాలిపోతున్నాయని స్థానికులు ఎంపిపికి మొరపెట్టుకున్నారు. ఈసమస్యపై అధికారులకు పలుసార్లు ఫిర్యాదు చేసినా ఏలాంటి ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. కాలనీలో రోడ్డు, భూగర్భడ్రైనేజీ, విద్యుత్ సమస్యలతో ప్రజలు అవస్థలు పడుతున్నారని 2019 లో మంత్రి మల్లారెడ్డి రూ.6 లక్షలతో రోడ్డు నిర్మాణానికి శిలాఫలకం వేసినా రోడ్డు పనులు చేపట్టలేదని తెలిపారు. ఎదులాబాద్‌లో పేద కుటుంబాలు అధికంగా ఉన్నాయని వారి సంక్షేమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. గ్రామ కార్యదర్శి ఉష, వార్డుసభ్యులు గుండ్ల అంజనేయులు, బేలె సురేశ్, సొసైటీ మాజీ డైరెక్టర్ జవాజి సత్తయ్య, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, భాస్కర్, చందు ఉన్నారు.

## శామీర్‌పేటలో అన్నదానం



శామీర్‌పేటలో బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగ అన్నదాన కార్యక్రమం జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, డిసెంబరు 2, ప్రభాతవార్త**
శామీర్‌పేట గ్రామంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. శామీర్‌పేటలో బొడ్రాయి,పోతలింగరాజుల విగ్రహాల ప్రతిష్టల సందర్భంగ శామీర్‌పేట గ్రామ మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ప్రతిష్ట పూజా కార్యక్రమంలో పాల్గొన్న శామీర్‌పేట ఎంపిటిసి సభ్యుడు డి.సాయిబాబు, సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, కోఆప్షన్ మెంబర్ మహేందర్‌యాదవ్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఆ తరువాత అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. శామీర్‌పేట గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట పండుగ సందర్భంగ భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

## కార్మిక చట్టాలకు కేంద్ర ప్రభుత్వం తూట్లు




ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్‌లో ఏఐటీయూసీ నాయకుల నిరసన ప్రదర్శన

**ఘట్‌కేసర్, డిసెంబర్ 2, ప్రభాతవార్త:**
నరేంద్రమోదీ కార్మిక వ్యతిరేక ప్రధానమంత్రిగా గుర్తింపు తెచ్చుకున్నాడని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి జయచంద్ర అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా శుక్రవారం నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్ ఆవరణలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన జరిపారు. బిజెపి ప్రభుత్వ పాలనలో కార్మికచట్టాలు గల్లంతు అయ్యాయని జయచంద్ర విమర్శించారు. కార్మికులకు 8 గంటల పనికాలం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, మోదీ ప్రభుత్వాని ్న గద్దె దించేందుకు కార్మికులు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్ర మంలో సీపీఐ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్, మండల ఉపాధ్యక్షులు ఎం.రామచంద్ర, రాజ్‌కుమార్, అధ్యక్షులు బి.పాండు యాదవ్, మైసయ్య, జంగమ్మ, సువర్ణ, భానుమతి, లక్ష్మి, రాధ తదితరులు పాల్గొన్నారు.